క్లుప్తంగా

39వ వార్డు వలంటీర్ల రాజీనామా



జోన్-4 కమిషనర్‌కు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

జగదాంబ : ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డిని, నియోజకవర్గంలో వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించుకోవాలనే ధ్యేయంతో తొమ్మిది మంది వలంటీర్లు రాజీనామా చేశారు. బుధవారం జీవీఎంసీ 39వ వార్డుకు చెందిన పోలవరపు వరలక్ష్మి, కాకర పవన్ కుమార్, సమ్మి వినయ్‌కుమార్, ఆయిషా బేగం, అబ్దుల్ సలీం, కొల్లి కృష్ణసాయి తదితరులు జోనల్ కార్యాలయంలో కమిషనర్ ప్రసాదరావుకు రాజీనామా పత్రాలు అందజేశారు. విధులకు ఆటంకం కలిగించే పార్టీలకు బుద్ధి చెప్పాలనే ఉద్దేశ్యంతో రాజీనామాలు చేశామని తెలిపారు. ఇప్పుడు తామంతా స్వచ్ఛందంగా వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేస్తామని, తమని ఆపేవారే లేరని మండిపడ్డారు.

పరస్పర అభివాదాలు



పరస్పరం అభివాదం చేసుకుంటున్న వాసుపల్లి, లక్ష్మీనారాయణ

దాబాగార్డెన్స్ : ఎన్నికల ప్రచారంలో ఎప్పుడూ చూడనివి కనిపిస్తుంటాయి. ప్రత్యర్థులైనా.. గతంలో ఒకరినొకరు దుర్భాషలాడుకున్నా..ఎన్నికల వేళ పార్టీలు వేరైనా అభ్యర్థులు ఎదురెదురుగా కనిపిస్తే పరస్పర అభివాదాలు చేసుకుంటుంటారు. అలాగే వైఎస్సార్‌సీపీ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు, ఆ పార్టీ ఉత్తర నియోజకవర్గ అభ్యర్థి లక్ష్మీనారాయణ బుధవారం ఆశీల్‌మెట్ట సంపత్ వినాయగర్ ఆలయం వద్ద పరస్పర అభివాదాలు తెలుపుకున్నారు. ఒకరికొకరు ఓటు అభ్యర్థించుకున్నారు. కాసేపు రాజకీయ అంశాలపై చర్చించుకున్నారు.

వాసుపల్లికి విశ్వబ్రాహ్మణ సంఘం మద్దతు



వాసుపల్లికి మద్దతు తెలుపుతున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

దాబాగార్డెన్స్ : వైఎస్సార్‌సీపీ దక్షిణ నియోజకవర్గ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌కి విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మద్దతు పలికారు. ఆయనను మరోసారి గెలిపించుకునేందుకు తామంతా తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. వాసుపల్లి కార్యాలయంలో బుధవారం 38వ వార్డు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వాసుపల్లిని కలిసి సత్కరించారు. నియోజకవర్గంలో విశ్వబ్రాహ్మణులకు వాసుపల్లి అందించిన సహకారానికి రుణపడి ఉంటామన్నారు. సమస్య అంటే ముందుండే నాయకుడు వాసుపల్లి గణేష్‌కుమార్ అని, అటువంటి నాయకుడ్ని గెలిపించుకోవడం తమ బాధ్యత అన్నారు. కార్యక్రమంలో 38వ వార్డు విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు గురజాపు రవి, పెదగాడ బాబ్జి, పాటోజీ ప్రసాద్, రామోజీ పెదబాబు, పాటోజీ నాని, కోసూరి సురేష్, జుత్తాడ చంద్రరావు, సత్యానంద్, పెదగాడ ప్రసాద్, పాటోజీ మురళీకృష్ణ బ్రదర్స్, శ్రీరామ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వాసుపల్లికి అండగా నిలుస్తాం..



వాసుపల్లికి మద్దతు తెలుపుతున్న సురపతి అప్పన్న తదితరులు

అల్లిపురం : దక్షిణంలో వాసుపల్లి గణేష్‌కుమార్‌కు అండగా నిలబడతామని 32వ వార్డు వైఎస్సార్‌సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ సురపతి అప్పన్న అన్నారు. బుధవారం వాసుపల్లి కార్యాలయంలో ఆయనను కలిసి సత్కరించారు. వై.గోవింద్, చెన్నా ఎల్లాజీ, పండు, శివ, మహేష్, అనిల్, జె. శ్రీను, నాగమణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌బాబు ఇచ్చే పెన్షనే ఆధారం..

నా వయసు 72 సంవత్సరాలు. పక్షవాతంతో బాధపడుతున్నాను. జగన్‌బాబు ఇచ్చే పెన్షనే ఆధారం. ప్రతి నెలా ఒకటో తేదీ ఉదయాన్నే వలంటీర్ వచ్చి పింఛన్ ఇచ్చేవారు. చంద్రబాబు పుణ్యమా అంటూ వాళ్లని సేవలకు దూరం చేశారు. ఐదేళ్లుగా ఎక్కడికీ వెళ్లకుండా పింఛన్లు తీసుకుంటున్న మేము మళ్లీ గవర్నమెంట్ ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి వచ్చింది. ఈ పాపం చంద్రబాబుకు తగులుతుంది.

– గోపాలరావు, రామ్‌నగర్,





పింఛన్‌దారులతో వైఎస్సార్‌సీపీ 33వ వార్డు పార్టీ నాయకులు కర్రి నీలకంఠం, బొడ్డేటి ప్రసాద్ తదితరులు



మెట్లు ఎక్కలేక అవస్థ పడుతున్న దివ్యాంగ మహిళ

మళ్లీ అవే అవస్థలు

- బాబు పాలనను గుర్తుకు తెచ్చుకుని వణికిపోయిన పండుటాకులు
- చంద్రబాబూ.. ఇది నీకు తగునా అంటూ వాపోయిన వైనం

పండుటాకులను ఎప్పుడో ఐదేళ్ల కిందటి కష్టాలే మళ్లీ పలకరించాయి. పెన్షన్ కోసం ఎక్కడికో వెళ్లి.. లైన్‌లో నిలబడి పింఛన్ తీసుకునే దుస్థితి మరోసారి ఎదురవడంతో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఆందోళనకు గురయ్యారు. టీడీపీ అధినేత చంద్రబాబు కుట్ర వల్లే ఇలా జరిగిందని వారంతా వాపోయారు. ఐదేళ్లలో లేని కష్టం ఇప్పుడు పడుతున్నామని చంద్రబాబుకు పింఛన్‌దారులు శాపనార్థాలు పెడుతున్నారు.

దాబాగార్డెన్స్ : ప్రతి నెలా ఒకటో తేదీన సూర్యోదయంతో పోటీ పడుతూ, కోడి కూయక ముందే వలంటీర్లు లబ్ధిదారుల వద్దకు వెళ్లి నగదు అందించేవారు. అలాంటిది వారిని విధుల నుంచి తొలగించి, ప్రజలు ఇబ్బంది పడేలా చేయడం దారుణమని పలువురు వాపోతున్నారు. అధికారం రాకుండానే చంద్రబాబు దిగిపోవాలని, రాకూడదని మండిపడుతున్నారు. దక్షిణ నియోజకవర్గంలోని పలు సచివాలయాల్లో ఇలాంటి దృశ్యాలే కనిపించాయి. చాలా మంది లబ్ధిదారులు ఉండే ప్రాంతం ఒకటైతే సచివాలయం మరో చోట ఉండడంతో అంతేసి దూరాలు నడవలేక వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులకు గురయ్యారు. గతంలో నేరుగా లబ్ధిదారుల చెంతకే పింఛన్ అందజేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో పింఛన్ లబ్ధిదారులు సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ కనిపించారు. సాయంత్రం పొద్దుపోయే సరికి పరిస్థితి కొంత చక్కబడింది. ఆ సమయంలో పెద్ద ఎత్తున పింఛన్లు తీసుకునేందుకు క్యూ కట్టారు. సిబ్బంది వెంటనే పింఛన్ అందజేశారు. పలువురు పింఛన్‌దారులు చంద్రబాబే ఇదంతా చేశాడని దుమ్మెత్తి పోయగా.. ప్రతిపక్ష పార్టీలకు చెందిన లబ్ధిదారులు కూడా కొంత విసుగు చెందారు.

మాలాంటి వారిని ఉసురు పెట్టడం తగునా?

నాకు 82 ఏళ్లు. ఆరోగ్యం బాగు లేక మంచం పట్టాను. నడవలేని పరిస్థితి. ప్రతి నెలా ఒకటో తేదీనే వలంటీర్ వచ్చి పింఛన్ ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదంట? నేను వెళ్లాలని అంటున్నారు. నా మనవడు వికలాంగుడు. ఉదయం సచివాలయానికి వెళ్తే డబ్బులు రాలేదని చెప్పారంట. మధ్యాహ్నం వెళ్తే డబ్బులు ఇచ్చారు. నా మనవడు సచివాలయం మెట్లు ఎక్కలేక అవస్థలు పడ్డాడు. మాలాంటి వారిని ఉసురు పెట్టడం తగునా?

– నారాయణమ్మ

మా పొట్ట కొట్టారు..



మాకు మళ్లీ పాతరోజులు గుర్తుకు వచ్చాయి. గతంలో ఎండావానల్లో ఇలాగే అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల దగ్గర పింఛన్ కోసం పడిగాపులు పడేవాళ్లం. జగన్‌బాబు వచ్చిన తర్వాతే ఇంటికి పింఛన్ పంపిస్తున్నారు. అంతా బాగుందనుకుంటే మళ్లీ మా పొట్ట కొట్టారు.

– పిల్లి జోగారావు, లక్ష్మీనగర్, 35వ వార్డు

చంద్రబాబు ఎప్పుడూ అంతే..



బాబు మళ్లీ ఇలాగే చేస్తారా.. వలంటీర్ ఇంటికి రాదా.. ప్రతి నెల ఒకటో తేదీన పింఛను ఇవ్వరా.. మేమే వెళ్లి తీసుకోవాలా.. ఇవేం బాధలు బాబూ.. టీడీపీ వాళ్లను వీధుల్లోకి రానివ్వకుండా చేయాలి. జగన్‌బాబు వస్తేనే మాలాంటి వాళ్లకు సుఖం.

– జి. గంగమ్మ, వెలంపేట, 35వ వార్డు

ఇంటికొచ్చి పింఛన్ ఇచ్చారు..



ప్రభుత్వం ఆదేశించడంతో బుధవారం సాయంత్రం సచివాలయ ఉద్యోగులు వచ్చి ఇంటి వద్ద పింఛన్ అందజేశారు. 1వ తేదీన అందాల్సిన పింఛన్ చంద్రబాబునాయుడు అడ్డుకట్ట వేయడంతో ఈరోజు ఉదయం వలంటీర్ నాకు పింఛన్ అందజేశారు. ఈ తిప్పల తప్పాలంటే మళ్లీ జగన్‌బాబే ముఖ్యమంత్రి కావాలి.

– అబ్దుల్ సమ్మ, వితంతు పింఛన్ లబ్ధిదారు, బంగారమ్మ మెట్ట

ఉదయం నుంచి కాపలా కాస్తే..



పింఛన్ కోసం ఉదయం నుంచి కాపలా కాస్తే సాయంత్రానికి ఇచ్చారు. ప్రతి నెల 1వ తేదీన వలంటీర్లు ఇంటికి వచ్చి ఇచ్చేవారు. ప్రతిపక్షాలు వలంటీర్ వ్యవస్థపై విషం చిమ్మటంతో వలంటీర్లను పింఛన్లు ఇవ్వకుండా ఆపారు. మూడు రోజులుగా పింఛన్ కోసం ఎదురు చూస్తున్నాను. ఎట్టకేలకు ఇచ్చారు.

– వెలగ అప్పారావు, వృద్ధాప్య పింఛన్‌దారు, నీలమ్మవేపచెట్టు

వికలాంగుడిగా ఇబ్బంది పడ్డాను..



వికలాంగుడిగా పింఛన్ కోసం మూడు రోజులుగా ఇబ్బంది పడ్డాను. వలంటీర్లు ఐదు సంవత్సరాలుగా 1వ తేదీ తెల్లవారక ముందే ఇంటికి వచ్చి పింఛన్ అందజేసేవారు. ప్రతిపక్షాలు అనవసరంగా వలంటీర్ల సేవలను అనుమానిస్తున్నాయి. మాలాంటి వారికి వలంటీర్ల సేవలు అవసరం. మళ్లీ జగనే ముఖ్యమంత్రిగా గెలవాలి.

– ఖీశెట్టి శ్రీనివాసమూర్తి, వికలాంగ పింఛన్‌దారు, వెంకటేశ్వరమెట్ట

మత్స్యకారులు సురక్షితంగా బయటపడటం ఆనందదాయకం

ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్



క్షేమంగా తిరిగి వచ్చిన మత్స్యకారులతో ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి, కోలా గురువులు

మహారాణిపేట : రెండు రోజుల క్రితం గల్లంతైన మత్స్యకారులు సురక్షితంగా తిరిగి రావడం ఆ కుటుంబాలకే కాదు, మత్స్యకారులకు, తనకు ఎంతో సంతోషంగా ఉందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. బుధవారం మత్స్యశాఖ కార్యాలయం వద్ద సురక్షితంగా తిరిగి వచ్చిన మత్స్యకారులను ఆయన కలుసుకున్నారు. వారు సముద్రంలో ఎదుర్కొన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన ఫైబర్ బోటు, చేపల వలకు నష్టపరిహారం, జీవన భృతి కల్పించాలని మత్స్యకారులు గణేష్‌కుమార్‌ను కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా నష్టపరిహారం అందించే బాధ్యత తీసుకుంటానని వారికి వాసుపల్లి భరోసా కల్పించారు. మత్స్యకారులు గల్లంతైన విషయం తెలిసిన వెంటనే ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు తదితర నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రాణాలతో తీసుకువచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చామని నాయకులు తెలిపారు. అదే విధంగా నేడు వారిని సురక్షితంగా ఆ కుటుంబాలకు అప్పజెప్పడం మత్స్యకారుడిగా ఎంతో ఆనందం కలిగించిందని వాసుపల్లి అన్నారు. కోస్ట్ గార్డ్, నేవీ అధికారులు, పోలీసులు శ్రమించినప్పటికీ ఫైబర్ బోట్లకు జీపీఎస్ లేకపోవడం వల్ల గుర్తించడానికి సమయం పట్టిందన్నారు. త్వరలో ఆ దిశగా చర్యలు తీసుకుంటామని ఎంపీ అభ్యర్థి ఝాన్సీ తెలిపారని అన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ, జనసేన కార్యకర్తలు

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురంలో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ నేతృత్వంలో టీడీపీ, జనసేన కార్యకర్తలు సుమారు 60 మంది వైఎస్సార్ సీపీ వార్డు కార్యాలయంలో బుధవారం పార్టీలో చేరారు. పార్టీ సీనియర్ నాయకుడు, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి కోడిగుడ్ల శ్రీధర్ పార్టీలో చేరిన మహిళా కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వార్డు అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీలో చేరామని, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి విజయానికి కృషి చేస్తామన్నారు. వేళంగిణిరావు, దాలిబాని మధు, చుక్క శ్యామ్‌సుందర్‌రెడ్డి, అన్నపూర్ణ, దేవి, జ్యోతి, కుమార్, సునీల్‌కుమార్, రమేష్‌బాబు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన కాంగ్రెస్ నాయకుడు..

జగదాంబ: కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు చాపల లక్ష్మణరావు వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. బుధవారం వార్డు ప్రచారంలో భాగంగా వెలంపేట, పందుపుల్లల సందులో జరిగిన ప్రచారంలో పార్టీలో చేరిన చాపల లక్ష్మణరావు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన చూసి పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ గెలుపునకు కృషి చేస్తానన్నారు.



కనకరెడ్డి సమక్షంలో వైస్సార్‌సీపీలో చేరిన లక్ష్మణరావు



పార్టీలో చేరిన మహిళలతో వాసుపల్లి గణేష్‌కుమార్

పార్టీలో చేరిన 50 మంది మహిళలు..

దాబాగార్డెన్స్ : దక్షిణ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ సమక్షంలో 29వ వార్డుకి చెందిన 50 మంది మహిళలు బుధవారం పార్టీలో చేరారు. పెందుర్తి శైలజ నేతృత్వంలో పార్టీలో చేరిన మహిళలను వాసుపల్లి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ సొంత నిధులతో సేవ చేసే నాయకుడు వాసుపల్లి గణేష్‌కుమార్‌ని గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పీతల వాసు, కోరాడ సురేష్, బెవర మహేష్, తమ్మినేని శ్రీను పాల్గొన్నారు.

వివాహిత బలవన్మరణం




భర్త, కుమార్తెలతో సౌజన్య(ఫైల్)

గోపాలపట్నం: సీతారామరాజు నగర్‌లో ఓ వివాహిత బలవన్మరణానికి పాల్పడి ఘటన జరిగింది. ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాలిలా.. జీవీఎంసీ 90వ వార్డు ఏపీఎస్‌ఈబీ కాలనీ సమీపంలోని సీతారామరాజు నగర్‌లో గల వీకేఆర్కేడ్ అపార్ట్‌మెంట్ మూడో అంతస్తులో గోపిదైల సౌజన్య(33), భర్త రామకృష్ణ, ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తోంది. మంగళవారం రాత్రి భర్త, పిల్లలతో కలిసి బెడ్ రూమ్‌లో నిద్రించింది. మధ్య రాత్రి సమయంలో హాల్‌లోకి వచ్చి ఫ్యాన్‌కు చున్ని కట్టి ఉరి వేసుకుంది. పెద్ద కుమార్తె ఇషిత చూసి తండ్రికి తెలియజేసింది. ఆమెను కిందకి దించి 100కు డయల్ చేసి భర్త సమాచారమిచ్చారు. టీపీటీ కాలనీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో రామకృష్ణ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఇషిత(13), రితిక(10) ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎయిర్‌పోర్టు సీఐ చక్రధరరావు, ఎస్‌ఐ రామకృష్ణ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మానసిక ఆందోళన కారణంగా ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి తండ్రి బాబూరావు చెబుతున్నాడు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన ఎయిర్‌పోర్ట్ పోలీసులు సౌజన్య మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

దాబాగార్డెన్స్ : విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం బుధవారం ప్రారంభించారు. శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. మంజుల ప్రారంభించారు. నేటి యువత శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి శిక్షణ శిబిరాలు ఎంతగానో అవసరమని, ఎక్కువ సమయం సెల్‌ఫోన్లతో గడుపుతూ విద్యార్థులు ఊహా ప్రపంచానికి అలవాటు పడి, నిజ జీవితంలో సమస్యలు ఎదుర్కొనే నైపుణ్యాన్ని కోల్పోతున్నారని చెప్పారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. కిరణ్మయి మాట్లాడుతూ 45 రోజుల పాటు సాగే శిక్షణలో 60 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తున్నట్టు చెప్పారు. బోత్రా షిప్పింగ్ సర్వీసెస్, సాయి సంస్థాన్ చారిటబుల్ ట్రస్ట్ ఈస్ట్ షిర్డీ సహకారంతో విద్యార్థులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మే 31 వరకు ప్రావీణ్యత గల కోచ్‌ల సహకారంతో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, కరాటే, వెయిట్‌లిఫ్టింగ్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్‌బాల్, రెస్లింగ్, యోగా, క్రికెట్, బ్యాడ్మింటన్ తదితర క్రీడల్లో ఇవ్వనున్న శిక్షణలో విద్యార్థినులు పాల్గొనాలని కోరారు.

వాసుపల్లికి కృష్ణా, మహేష్‌బాబు అభిమాన సంఘాల మద్దతు



వాసుపల్లికి మద్దతు తెలుపుతున్న కృష్ణా, మహేష్‌బాబు అభిమాన సంఘం ప్రతినిధులు

దాబాగార్డెన్స్ : వైఎస్సార్‌సీపీ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లికి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఆయన విజయానికి సహకారమందిస్తామని కృష్ణా, మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం వాసుపల్లిని కలిసి మద్దతు ప్రకటించారు. అసోసియేషన్ అధ్యక్షుడు బీసీహెచ్ అప్పారావు బృందం వాసుపల్లిని సత్కరించారు. ఇక్కడ వాసుపల్లి.. రాష్ట్రంలో సీఎం జగన్ విజయం తథ్యమన్నారు. త్వరలోనే వెయ్యి మందితో వైఎస్సార్‌సీపీలో చేరే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు రాంబాబు, ఎస్‌కే మదీనా, కె. శ్రీనివాసరావు, జీఎస్ కుమార్, రాజు, విజయ్ (చిన్నారి), కిరణ్ పాల్గొన్నారు.

ప్రజల గుండె చప్పుడు సీఎం జగన్

34వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, వాసుపల్లి



గజమాలతో బొత్స ఝాన్సీ, వాసుపల్లికి స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు



ఎన్నికల ప్రచారంలో ఓటరుతో ఆత్మీయ ఆలింగనం



34వ వార్డులో పార్టీ శ్రేణుల భారీ ర్యాలీ

అల్లిపురం : పెత్తందారులు, పేదలకు మధ్య జరుగుతున్న యుద్ధంలో ప్రజల గుండె చప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ చేపట్టిన రోడ్డు షోలో బొత్స ఝాన్సీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మేయర్ గొలగాని హరివెంకటకుమారి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు కోలా గురువులు, దక్షిణ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు ద్రోణంరాజు శ్రీవత్సవ్‌తో కలిసి రోడ్డు షోలో పాల్గొన్నారు. 34వ వార్డు అచ్చియ్యమ్మపేట వద్ద ప్రారంభమైన ఈ కార్యక్రమం డాల్ఫిన్ రోడ్డు మీదుగా 75 అడుగుల రోడ్డు, భూపేష్‌నగర్, జెండాచెట్టువీధి, లక్ష్మీదేవి పేట, నేతాజీనగర్ ప్రాంతాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ మాట్లాడుతూ ప్రజలు ప్రచారంలో అడుగడుగున హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతుంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై వారికున్న విశ్వాసం అర్థమై రెట్టింపు ఉత్సాహం వస్తుందన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ నియోజకవర్గ ప్రజలకు ప్రథమ గణపతిలా పొందుతున్న ఆదరణ చూస్తుంటే గెలుపు చిహ్నంలా ఉందన్నారు. విశాఖ ఆడపడుచుగా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆదరించాలని బొత్స ఝాన్సీ ప్రజలను కోరారు. అలాగే వాసుపల్లిని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. నియోజకవర్గం ఎమ్మెల్యేగా తనను మళ్లీ గెలిపించాలని వాసుపల్లి గణేష్‌కుమార్ కోరారు. 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో వార్డులో రోడ్డు విస్తరణ పనులు, డ్రైనేజీ, నూతన ఆస్పత్రి నిర్మాణం, కల్యాణ మండపాలు, సామాజిక భవనాల నిర్మాణాలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. తనను ఎమ్మెల్యేగా, బొత్సఝాన్సీని ఎంపీగా గెలిపించాలని కోరారు. వార్డు నాయకులు లింగం శ్రీనివాస్, లండా రమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల ఇంటింటి ప్రచారం



31వ వార్డులోఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బాపూ ఆనంద్



36వ వార్డులో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్



29వ వార్డులో ప్రచారం చేస్తున్న పీతల వాసు



ఇంటింటి ప్రచారం చేస్తున్న రాము, రమేష్ తదితరులు



ప్రచారం చేస్తున్న అప్పలరత్నం



కరపత్రాలు పంచుతున్న కొల్లి సింహాచలం

దాబాగార్డెన్స్ : వైఎస్సార్‌సీపీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌ని గెలిపించాలంటూ 31వ వార్డులో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డి బాపూ ఆనంద్ బుధవారం వార్డులో విస్తృత ప్రచారం గావించారు. వార్డు పరిధి కనకలదిబ్బ, బొడ్డునాయుడు తోట, యల్లమ్మతోట, చాకలిపేటలో ప్రచారం నిర్వహించారు. ఆయా బూత్‌ల అధ్యక్షులు గారి రాంబాబు, కర్రి ధనలక్ష్మి, దండ గణేష్, పెంటకోట బాబూరావు, వరలక్ష్మి, శాంతి, దుర్గ పాల్గొన్నారు.

36వ వార్డులో.. : జీవీఎంసీ 36వ వార్డులో ఆ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్ బుధవారం వార్డు పరిధి పలు ప్రాంతాల్లో పర్యటించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డు నాయకుడు మాసిపోగు రాజు స్థానికులు పాల్గొన్నారు.

29వ వార్డులో.. : జీవీఎంసీ 29వ వార్డు పరిధి పలు ప్రాంతాల్లో మండల అధ్యక్షుడు పీతల వాసు ముమ్మరంగా ప్రచారం చేశారు. విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించాలంటూ ఓటు అభ్యర్థించారు.

33వ వార్డులో..

అల్లిపురం : రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని 33వ వార్డు నాయకులు పచ్చిరపల్లి రాము, ఎం.రమేష్ బుధవారం వార్డులో విస్తృతంగా ప్రచారం చేశారు. వార్డులోని వివేకానందకాలనీ, అమ్మవారివీధి, పిల్లివారి వీధి, కుమ్మరవీధి, బంగారమ్మమెట్ట ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బూత్ ప్రెసిడెంట్లు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్వేయర్ బెల్ట్ ప్రాంతంలో..

జగదాంబ : వైఎస్సార్‌సీపీ గుర్తు ఫ్యాన్‌కు ఓటు వేయాలని జీవీఎంసీ 39వ వార్డు ఇన్‌చార్జి కొల్లి సింహాచలం అన్నారు. బుధవారం వార్డులో కన్వేయర్ బెల్ట్ ప్రాంతంలో వార్డు నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ని గెలిపించుకుందామన్నారు. వార్డు నాయకులు పాల్గొన్నారు.

30వ వార్డులో..

మహారాణిపేట : జీవీఎంసీ 30వ వార్డు కార్పొరేటర్ కొడూరు అప్పలరత్నం బుధవారం వార్డులో విస్తృతంగా పర్యటించి ఎంపీగా బొత్స ఝాన్సీని, ఎమ్మెల్యేగా వాసుపల్లిని గెలిపించాలని ఓటర్లను కోరారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై అవగాహన తప్పనిసరి



సిబ్బందితో మాట్లాడుతున్న జేసీ మయూర్ అశోక్

మహారాణిపేట : పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై సంబంధిత అధికారులు అవగాహన కలిగి ఉండాలని, కింది స్థాయి సిబ్బందికి తెలియజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గ ఎన్నికల సిబ్బందితో బుధవారం సాయంత్రం తన ఛాంబర్లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగం, శిక్షణ సదస్సులు తదితర అంశాలపై కింది స్థాయి అధికారులకు మార్గనిర్దేశం చేశారు. గురువారం జరిగే తొలి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ అనంతరం ఆయా నియోజకవర్గాలకు సిబ్బందిని కేటాయిస్తారని, దాని ప్రకారం శిక్షణ సదస్సుల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 10, 11వ తేదీల్లో తొలి విడత శిక్షణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మే నెల 5వ తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకుంటారని, ఆ క్రమంలో ఇప్పటి నుంచే ప్రణాళికల కోసం సన్నద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో తూర్పు నియోజకవర్గ ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు మొదటి విడత ర్యాండమైజేషన్

మహారాణిపేట: ఎన్నికల్లో పాల్గొనే పోలింగ్ అధికారులకు గురువారం మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.మల్లికార్జున తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులను నిర్ణయించనున్నట్లు వెల్లడించారు. వీరందరికీ మొదటి విడత శిక్షణను ఈ నెల 10 నుంచి నిర్వహిస్తామన్నారు. ఏ ఉద్యోగికీ ఇందులో మినహాయింపు లేదని.. ఎవరైనా గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

నియోజకవర్గం	శిక్షణ కేంద్రం	శిక్షణ తేదీ
భీమిలి	ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ, సంగివలస	10, 12
విశాఖ తూర్పు	ఏయూ సివిల్ ఇంజినీరింగ్ క్లాస్ రూమ్	10,12
విశాఖ దక్షిణ	ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ, జైల్‌రోడ్	10
విశాఖ ఉత్తర	ఏయూ మెయిన్ ఇంజినీరింగ్ బ్లాక్	10,12
విశాఖ పశ్చిమ	ఏయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ బ్లాక్	10,12
గాజువాక	టీఎస్సార్ అండ్ టీబీకే డిగ్రీ కాలేజీ , శ్రీనగర్, గాజువాక	10,12
పెందుర్తి	పెందుర్తి గవర్నమెంట్ హైస్కూల్	10,12